Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం, 23 ఆగష్టు 2024
పేజీలు: 06



## 108 లో ప్రసవం.

భీమ్‌గల్, ఆగష్టు 22, సూర్య మేజర్ న్యూస్



భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన పొట్టోడి సోను అనే మహిళ 108 లో ప్రసవం అయ్యింది. సోను కు పురిటి నొప్పులు రావడంతో 108 కి ఫోన్ చేశారు. ముచ్కూర్ నుండి భీమ్‌గల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొస్తుండగా మార్గ మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. దాంతో 108 సిబ్బంది ఈఎంటీ సుందర్, పైలట్ రాం కుమార్ మహిళ కు సుఖ ప్రసవం చేశారు. పుట్టిన మగ బిడ్డ, తల్లి ఇద్దరు క్షేమంగా ఉన్నారు. ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రి లో అడ్మిట్ చేశారు. సుఖ ప్రసవం చేసి తల్లి, బిడ్డను క్షేమంగా ఆసుపత్రి కి చేర్చిన 108 సిబ్బంది కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పుల బాధ భరించలేక యువరైతు ఆత్మహత్య

భిక్కనూర్, ఆగష్టు 22, సూర్య మేజర్ న్యూస్

అప్పుల బాధ భరించలేక గడ్డి మందు తాగి యువ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఏనుగు సంతోష్ రెడ్డి (39) అనే రైతు అప్పుల బాధ భరించలేక తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి మందు తాగగా స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.




## సిద్దుల గుట్ట సాక్షిగా చేసిన ప్రమాణం ఏమైంది.

- రైతుల ఉసురు తగలకుండా పోదు.
- భేషరతుగా రైతులకు రుణమాఫీ చేయాలి.
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి.
- ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో రైతుల ధర్నా.
- ఆర్మూర్ అభివృద్ధిని మరిచిన ఎంపీ ఎమ్మెల్యేలు.



ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 22 సూర్య మేజర్ న్యూస్.

ఆర్మూర్ సిద్దుల గుట్ట సాక్షిగా రైతులకు రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి చేసిన ప్రమాణం ఏమైందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన రైతులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో జీవన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రాకముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలను ఆగస్టులోపు రుణ మాఫీ చేస్తానని ఇచ్చిన మాటను ఆయన గుర్తు చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 80 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరబించారు. రుణమాఫీ కానీ రైతులు రోడ్డెక్కి ధర్నాలకు దిగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రైతుల ఉసురు ఊరికే పోదని అన్నారు. అన్నదాతలను ఏడిపించడం ఎవరికీ మంచిది కాదన్నారు. ఆర్మూర్ అడ్డా ఉద్యమాల గడ్డగా నిలిచిందన్నారు. గతంలో పసుపు బోర్డు ఏర్పాటు సాధన కోసం రైతులు ఉద్యమించిన తీరును గుర్తు చేశారు. వెంటనే రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై నే కాకుండా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై నిరంతరం ఉద్యమిస్తామన్నారు. లబ్ధి దారులకు 4 వేల రూపాయల పింఛన్లు, రెండున్నర

2

## పంట రుణాల రెన్యువల్ వేగవంతం చేయాలి.

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 22

అలసత్వం ప్రదర్శించకుండా పంట రుణాలను రెన్యువల్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బ్యాంకర్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాలో రుణమాఫీ పొందిన రైతులకు పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలని ఇప్పటివరకు ఎస్బిఐ తో పాటు ఇతర బ్యాంకులతో రుణాల రీ షెడ్యూల్ చాలా తక్కువగా ఉందని వ్యవసాయ శాఖ అధికారులతో చేయాలని తెలిపారు .మహిళ స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా శక్తి రుణాలను మంజూరులో చాలా బ్యాంకులు జాప్యం చేస్తున్నాయని మహిళా రుణాల మంజూరుకు సహకరించాలని బ్యాంక్ అలరను ఆదేశించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖలతో అధికారులు సమన్వయం చేసు



కుంటూ త్వరగా రుణాలను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ త్వరగా రైతులకు పంట రుణాలు లక్ష అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి : ఆర్డీఓ మన్నె ప్రభాకర్

ఎల్లారెడ్డి, ఆగష్టు 22, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నిలిచి పోయిన పెండింగ్ పనులు, విద్యుత్, మురికి కాలువలు, రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ పంచాయతీ రాజ్ డీ ఈ గిరిదర్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ మాట్లాడుతూ., పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడాలని డీ ఈ గిరిధర్ కు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎల్లారెడ్డి తహసిల్దార్ మహేందర్, పంచాయతీరాజ్ డి ఈ గిరిధర్, విద్యుత్ ఏడి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిద్దుల గుట్ట సాక్షిగా చేసిన ప్రమాణం ఏమైంది.

( మొదటి పేజీ తరువాయి )

లక్షల మందికి తులం బంగారం, రైతులకు 500 బోనస్, రైతు బంధు పథకాలపై ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు.



## దమ్ముంటే ప్రజలకు కేటాయించిన 10 శాతం స్థలాలు తిరిగి తీసుకో..

### ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కి సవాల్ విసిరిన జీవన్ రెడ్డి.

ఆర్మూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అహాయంలో మైనారిటీలకు క్రైస్తవులకు హాజ కుల సంఘాలకు కేటాయించిన 10 శాతం స్థలాలను దమ్ముంటే తిరిగి తీసుకోవాలని జీవన్ రెడ్డి సవాల్ విసిరారు. అధికార పార్టీ నాయకులు పోలీసులను ఉసిగొల్పి కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. నా భార్య, అమ్మ పై కేసులు పెట్టి పెట్టారని, నాకు సంబంధించిన స్థలాలను కూల్ చేయడానికి కుట్ల చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా జర్నలిస్టులకు అందించిన పట్టాలను తిరిగి తీసుకో ఏం జరుగుతుందో చూడు అంటూ ఎమ్మెల్యే పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధిని మరిచిన ఎమ్మెల్యే, ఎంపీలు దృష్టి సారించాలన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ తోడ్పాటు అందించాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ల మధ్య జరుగుతున్న గొడవలతోనే సమయం సరి పోతుందన్నారు.అభివృద్ధిని మరిచిన నేతలుగా చరిత్రలో మిగిలిపోతారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, నాయకులు అల్జాపూర్ మహేందర్, సుంకరి రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలి

## తాసిల్దార్, ఎంపీడీవో

సదాశివనగర్, ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్





ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలని చెట్ల ద్వారానే ప్రాణవాయువు లభిస్తుందని ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటినచో ప్రాణావాయువు అధికంగా లభిస్తుందని తాసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్ కుమార్ లు అన్నారు. గురువారం సదాశివనగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో అమ్మకు ఒక మొక్క అనే పేరుతో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకొని పెంచాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్, అధ్యాపకులు భానుమతి, రాజశేఖర్, పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు రుణమాఫీ పై

## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ధర్నా

### - అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్.





ఎల్లారెడ్డి, ఆగస్ట్ 22, సూర్య మేజర్ న్యూస్

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఎల్లారెడ్డి నియోజకవర్గ కార్యకర్తలు, రైతులతో ధర్నాచేశారు. అనంతరం బారాస నాయకులు కార్యకర్తలతో నిరసన వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ., కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అదేవిధంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకానికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ అమలు చేయడం లేదని, ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిలిచిపోయిన పనులను వదిలి అమెరికా ప్రయాణంలో మునిగితేలుతున్నారు. గెలవకముందు అనేక వాగ్దానాలు చేసి, గెలిచిన తర్వాత ఎప్పుడు విదేశీ ప్రయాణాలు నియోజకవర్గం ను మర్చి పోయినట్లు ఎద్దేవా చేశారు. ఇప్పటికే తన హయాంలో బస్టాండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వంద పడకల ఆసుపత్రి తుది దశలో ఉన్నాయని, వాటిని పూర్తి చేయడం చేతకాక పట్టణ కేంద్రంలో ఆయా వార్డులో సిసి రోడ్లు తూతు మంత్రంగా సాంక్షన్ చేసి, ఎప్పుడు టూర్లు టూర్లు అంటూ తిరుగుతుంటాడు అని ఆయన అన్నారు. ఇప్పటివరకు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితం అని చెప్పి బస్సుల సర్వీసులను తగ్గించారని, వీటన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త ప్రజల దృష్టికి తీసుకెళ్లి గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ నర్సింలు, సాయిలు, కపిల్ రెడ్డి, బలరాం నాయక్, శ్రీనివాస్ నాయక్, ఆదిమూలం సతీష్ గుప్తా, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, పటేల్ సాయిలు తదితర నాయకులు రుణమాఫీ కానీ రైతులు పాల్గొన్నారు.

# ఎడపల్లి లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.

ఎడపల్లి, ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహం ప్రక్కన రైతులు టిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీలో కాంగ్రెస్ వైఫల్యం చెందిందంటూ రైతులకు రుణమాఫీ తక్షణమే ఇప్పించాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం తహసిల్దార్ ధన్వాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., రైతులకు రుణమాఫీలో ఆధార్, బ్యాంకు బుక్కులు వంటి వాటిని కల్పిత కారణాలు తెలుపుతూ, రుణమాఫీ చేయకపోవడం విడ్డూరమని,రోజుకో కారణం చెప్తూ, కాలయాపన చేస్తూ కాంగ్రెస్ రైతులను మోసం చేస్తుందని ఎద్దువ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే శ్రీనివాస్, ఎడపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్, ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఎంపీటీసీలు బాబా, పి పద్మముత్తన్న, వనజ నాగరాజు, శ్రీనివాస్ గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువజన అధ్యక్షులకు

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 22

కామారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ జన్మదిన రోజు సందర్భంగా గురువారం పాల్వంచ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్, మాచారెడ్డి మండల యువజన అధ్యక్షులు చెల్లాపురం రాజిరెడ్డి, పాల్వంచ మండల యువజన అధ్యక్షులు సమరసింహారెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., మునుముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్నతమైన పదవి బాధ్యతలను స్వీకరించాలని కోరుకున్నారు.

# నగరేశ్వర మందిరం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న

## పోచారం శ్రీనివాసరెడ్డి, కాసుల బాలరాజ్..

బీర్కూర్, ఆగష్టు 22, సూర్య మేజర్ న్యూస్

బీర్కూరు మండలంలోని నగరేశ్వర ఆలయ ప్రారంభోత్సవానికి ఉదయం 11 గంటలకి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని బీర్కూరు మండల కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పోచారం అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాగలరని తెలిపారు.

# దిక్కుతోచని స్థితిలో 55 టు 61 వీఆర్ఏలు.

- ప్రజా ప్రతినిధుల కాళ్ళ వేళ్ళ పడుతున్న వైనం.
- వారసత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూపులు.
- కాంగ్రెస్ ప్రభుత్వం పై గంపెడు ఆశలు...

**ఆర్మూర్ ప్రతినిధి, ఆగష్టు 22 సూర్య మేజర్ న్యూస్.**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏల జీవితాలతో చెలగాటమాడింది. వీఆర్ఏలను రెండు వర్గాలుగా విభజించింది. వయస్సు పైబడిన వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆశ చూయించింది. కానీ అది నిరాశ గానే మిగిలి పోయింది.. కాగా ఎటు తోచని 55 నుండి 61 సంవత్సరాలలోపు వీఆర్ఏలు, వారి వారసులు దారి దొరకక పార్టీలకతీతంగా కనబడిన ప్రజాప్రతినిధులను కలుస్తూ కాళ్ళ వేళ్ళ పడుతూ తమ దీన గాథను వెల్లబోసుకుంటున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన కరుణించి తమ జీవితాల్లో వెలుగు నింపాలని గంపెడ ఆశతో ఎదురుచూస్తున్నారు. 2020 సంవత్సరంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ ను రద్దు చేస్తూ కొత్త రెవెన్యూ చట్టానికి సీఎం కెసిఆర్ శ్రీకారం చుట్టిన విషయం విధితమే. అయితే అసెంబ్లీ సాక్షిగా అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పిస్తామని, 55 సంవత్సరములు పైబడి 61 సంవత్సరపు లోపు వీఆర్ఏ వారసులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాల లోపు ఉన్నవారికి విద్యార్హతను బట్టి అటెండర్, రికార్డర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో ఇతర శాఖలకు బదిలీ చేశారు. అలాగే 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి కానీ ఇంతలో ప్రభుత్వం మారిపోయింది. దీంతో ఒకవైపు 61 సంవత్సరాలు పైబడిన వారసుల ఉద్యోగాలు, 55 సంవత్సరముల నుండి 61 సంవత్సరంలోపు వీఆర్ఏ ల వారసులకు రావాల్సిన ఉద్యోగ అవకాశాల హామీ హామీ గానే మిగిలిపోయింది. అయితే ప్రస్తుతం 61 సంవత్సరాల పైబడిన వారసుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అలాగే ప్రస్తుతం 55 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలలోపు ఉన్న వీఆర్ఏ వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పడరాని పాట్లు పడుతున్నారు.రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 2500 మంది వీఆర్ఏ లు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. పార్టీలకతీతంగా బిజెపి, బిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు అధికార పక్షమైన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ



శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు సీతక్క, ఎమ్మెల్సీ లు జీవన్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, ప్రొఫెసర్ కోదండరాం, రెవె న్యూ ఉన్నత అధికారులు నవీన్ మిట్టల్, ట్రెస్సా నాయ కులు వంగ రవీందర్ రెడ్డి తదితరులను కలసి వినతి పత్రాలు అందజేశారు. జూలై నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సైతం అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ప్రతిపక్ష పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ గళం విప్పి ప్రభుత్వం దృష్టికి తెచ్చా రు. అయినప్పటికీ వారసత్వ ఉద్యోగాల నియామ కంపై ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వకపోవడంతో వీఆర్ఏలు వీఆర్ఏల వారసులు తీవ్ర మనోవేదనకు గురవు తున్నారు. పట్టు విడువని విక్రమార్కుల్లా హైద రాబాద్ చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. కలిసిన ప్రతి నాయకుడికి తమ బాధను వెల్లడి స్తున్నారు.



ప్రభుత్వం వారసత్వపు ఉద్యోగాలు కల్పించే విధంగా చూడాలని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఎందు కంటే గతంలో వీఆర్ఏలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న సమయంలో ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న వీఆర్ఏలు వారసత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రజల పక్షాన నిలిచి ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా తమ సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఏడాది కాలంగా ఎదురు చూస్తున్న దళిత, బలహీన వర్గాల కుటుం బాలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం కల్పించుకొని సమస్యను పరి ష్కరించాలని అంటున్నారు.





## రుణమాఫీ చేసేంతవరకు పోరాటం ఉద్ధృతం చేస్తాం

**బిక్కనూర్, ఆగష్టు 22, సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోవడం పట్ల బిఆర్ఎస్ మండల నాయకులు ఆందోళన బాట పట్టారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పెట్టుబడి సహాయం కింద ఈ 15000 చొప్పున చెల్లిస్తానని చెప్పి చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు.




ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు భూమ్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, బాలగౌని రాజా గౌడ్, వల కొండ వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయి రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, కోడూరి సాయ గౌడ్, సరస్వతి ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుర్రి గోపాల్, ఆలయ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బోండ్ల రామచంద్రం, నాయకులు అంబల్ల మల్లేశం, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు, మాజీ ఉప సర్పంచ్ బోడ నరేష్, బస్వాపూర్ మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ ప్రోగ్రెస్ ను పెంచాలి.

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి బ్యూరో**
**సూర్య మేజర్ న్యూస్, ఆగష్టు 22**

ఎస్ హెచ్ జి బ్యాంకు లింకేజీ ప్రోగ్రెస్ ను చాలా తక్కువగా ఉందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా శక్తి కార్యక్రమం పైన డిపిఎంలు అడిషనల్ పీడీతో కలెక్టర్ కార్యాలయం చాంబర్లో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకు లింకేజీ ప్రోగ్రెస్ చాలా తక్కువగా ఉందని ఆయన అధికారులను ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాల వారీగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి వెంటనే పురోగతి సాధించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మిల్క్ అనిమల్ పౌల్ట్రీ లక్ష్యం ప్రకారం గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. మైక్రో ఎంటర్ప్రైజెస్ గ్రౌండ్ పైన రివ్యూ చేయడం జరిగిందని ప్రతిరోజు గ్రౌండ్ ప్రోగ్రెస్ ఉండాలని లేదంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు .అలాగే జిల్లాలో ఐదు మహిళా శక్తి క్యాంటీన్లను రాబై 20 రోజుల్లో ప్రారంభించాలన్నారు. మీసేవ కేంద్రాలను గుర్తించి గ్రౌండ్ చేయాలని అలాగే రెగ్యులర్గా ఫీల్డ్ విజిట్ చేసి స్కీముల గ్రౌండ్ కు బ్యాంకులలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు డి ఆర్ డి ఓ మురళి కృష్ణ, డిపిఎంలు రవీందర్రావు, సుధాకర్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర పహాడ్ గ్రామంలో బీహార్ వాసి ఆత్మహత్య

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగష్టు 22**

కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన రైతు జైపాల్ రెడ్డి వద్ద బీహార్ రాష్ట్రం నుంచి వచ్చి గ్రామంలో రోహిత్(25) వలస కూలీ పనులు చేస్తున్నాడు. వ్యక్తిగత కారణాల వల్ల బుధవారం రాత్రి రోహిత్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మండల ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల క్రీడాకారులకు ఏకరూప దుస్తుల పంపిణీ

బిక్కనూర్, ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులకు గురువారం సమాచార హక్కు చట్ట జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమంది విద్యార్థులు క్రీడలలో రాణిస్తున్నప్పటికీ వారికి సరైన సదుపాయాలు లేక వారి ప్రతిభను గుర్తించ లేకపోతున్నామని, క్రీడాకారుల కోసం తనవంతుగా ఏకరూప దుస్తులను అంద జేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, ఫిజికల్ డైరెక్టర్ నరసింహారెడ్డి, యూత్ నాయకులు బండి ప్రవీణ్, గజ్జె వేణు, రాజు, భరత్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం.

భీమ్‌గల్ ఆగస్ట్ 22 సూర్య మేజర్ న్యూస్



రుణమాఫీ పేరిట రోజుకో ప్రకటన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య ఆరోపించారు. గురువారం భీమ్‌గల్ మండల కేంద్రంలో ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నా కు మండలంలో వివిధ గ్రామాల నుండి రైతులు తరలివచ్చారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయకుంటే కాంగ్రెస్ పార్టీ లీడర్ల ను ఊరురా నిలదీస్తామని హెచ్చరించారు. సంపూర్ణంగా రుణమాఫీ చేసేవరకు బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రజలను, రైతులను, మహిళలను ఆరు గ్యారంటీల పేరుతో మభ్యపెట్టి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పైన ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. రైతు మాఫీ పచ్చి మోసమన్నారు. రైతు రుణమాఫీ పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో నాటకాలు ఆడుతున్నారని ఇది ప్రజలు గమనించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన రైతుల్లో నుండి 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని గుర్తు చేశారు. మిగితా 60 శాతం రైతులకు ఎలాంటి కండిషన్ లేకుండా మాఫీ వర్తింపు చేయాలన్నారు. రుణమాఫీ చేసే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు. పూటకో ప్రకటన చేస్తున్న మంత్రులకు రుణమాఫీ పైన అసలు స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. ఎప్పటి లోగా పూర్తి స్థాయి రుణమాఫీ చేస్తారో స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ద్రోహం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. ఈ ధర్నా కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్మూర్ మహేష్, చౌట్పల్లి రవి, శర్మనాయక్, శివసారి నర్సయ్య, మొయిస్, అబ్దుల్ రజాక్, ఉపాధి నర్సయ్య, రాగి నరసింహ చారి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, తాంసా రాజేష్, నిమ్మల నర్సయ్య, మూత లింబాద్రి, మాణిక్యాల శ్రీనివాస్, కిషన్, ఆవుసుల భూమేశ్వర్, తోగిటి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ.డి కార్యాలయం ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ నిరసన.

### కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్

ఎల్లారెడ్డి, ఆగస్ట్ 22, సూర్య మేజర్ న్యూస్





అదానీ కుంభకోణంపై దర్యాప్తు చేయడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)ని భారత జాతీయ కాంగ్రెస్ పదే పదే కోరింది. ఇది మొదట హిండెన్‌బర్గ్ నివేదిక ద్వారా బహిర్గతమైంది. ఆర్థిక మార్కెట్ నియంత్రణ సంస్థ అయిన ఎస్ ఈ బి ఐ యొక్క తీవ్రమైన రాజీకి తక్షణ చర్య అవసరమని రోజు రోజుకు ఈ కీలకమైన సమస్యపై మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పరిస్థితి యొక్క తీవ్రతను నొక్కి చెబుతుంది. ఈ స్కామ్‌ను బీజేపీ ప్రభుత్వం కప్పిపుచ్చడానికి చేస్తున్న ప్రయత్నం తీరును నిరసిస్తూ గురువారం హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) కార్యాలయం ఎదుట టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ నిరసన ప్రదర్శ నలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మరియు రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.

## ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు.

### ఎర్ర ప్రణీత్ రెడ్డి

రాజంపేట, ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్





రాజంపేట మండలంలోని అర్గొండ గ్రామానికి గత పదిహేను రోజుల నుండి ఉదయం లోకల్ బస్సు కావాలని కాలేజ్ విద్యార్థులు కోరడం జరిగింది. కావున వారి అభిప్రాయం మేరకు ఎమ్మెల్యే డిపో మేనేజర్ కి ఫోన్ చేసి, సమయంలో మార్పు చేసి అర్గొండ గ్రామానికి ఉదయం 8:00 గంటలకు లోకల్ వేయమని చెప్పడం జరిగింది. అనంతరం డీపో మేనేజర్ కలిసి వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. విద్యార్థి, విద్యార్థినులు అందరు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోగలరని ఎర్ర ప్రణీత్ రెడ్డి తెలిపారు.

## మహిళా ఐకెపి అదనపు గది ప్రారంభించిన ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి.

ఎడపల్లి, ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదులో ఐకెపి భవన్ ప్రక్కన నూతనంగా నిర్మించిన మరో మహిళా ఐకెపి గదిని పూర్తయిన సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ., మండలానికి నాలుగు కుట్టు మిషన్లు మంజూరు చేస్తూ,వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఐకెపి భవనం ముందర చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మానాల మోహన్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఎల్లయ్య రజిత యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పులి శ్రీనివాస్ రావు, డిఆర్డిఏ పిడి సాయ గౌడ్, ఉపాధి పథకం ఏపీఓ శ్రీవాణి, మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, సొసైటీ చైర్మన్ పోల మల్కా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బంజ కామప్ప, కె.సూర్యనారాయణ, యాసాడ రాజ్ కుమార్, శివరామ ప్రసాద్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఐరన్ ల నవీన్, మైదం ప్రతాపరెడ్డి, బండారు హబీబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# పోచారం కాల్వలో పడి వృద్ధుడి మృతి.

నాగిరెడ్డిపేట్, అగస్టు 22, సూర్య మేజర్ న్యూస్.

కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లిన వృద్ధుడు ప్రమాదవశాత్తు పోచారం ప్రధాన కాలువలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని తాండూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..., తాండూర్ గ్రామానికి చెందిన గుట్టమీది రాజయ్య ( 60 )బుదవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో కాలకృత్యాలు తిర్చుకోవడానికి ఇంటి నుంచి సైకిల్ పైన బయటికి వెళ్ళాడు. ఆయన గురువారం ఉదయం వరకు ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు దిగులు చెంది అతని కోసం గాలించగా తాండూర్ బ్రిడ్జి వద్ద పోచారం కాల్వ లో అతని మృత దేహం లభ్యమైనట్టు తెలిపారు. రాజయ్య కాల కృత్యాలకు వెళ్లిన ప్రమాద వశాత్తు పోచారం కాల్వలో పడి నీట మునిగి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుని భార్య సత్యవ్వ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.



# నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి: ఎంపీడీవో

రాజంపేట, ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్

నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని ఎంపీడీవో రాజేశం అన్నారు. రాజంపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా పాఠశాలలో అమ్మ చెట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలుష్య నివారణ కోసం చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి.

**- నాగిరెడ్డిపేట్ ఫారెస్టు రేంజ్ అధికారి వాసుదేవ్.**

నాగిరెడ్డిపేట్,అగస్టు 22, సూర్య మేజర్ న్యూస్.

పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క చనిపోకుండా కాపాడాలని నాగిరెడ్డి పేట్ ఫారెస్టు రేంజ్ అధికారి వాసుదేవ్ కోరారు. ఆయన గురువారం మాల్తుమ్మెద లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరు తన తల్లి పేరిట ఒక మొక్క నాటాలనే లక్ష్యంతో చేపట్టిన " ఏక్ పేడ్ మాకే నామ్ " కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. మండలంలోని మాల్తుమ్మెద వద్ద గోపాల్‌పేట్ హై స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ చెట్లను నరికేయడం వల్ల, చెట్లు తగ్గి పోవడంతో కాలుష్య వాతావరణం ఏర్పడుతుందని, ఎండాకాలంలో ఉష్ణో గ్రతలు అధికమైయ్యాయని, వర్షాకాలంలో తగినన్ని వర్షాలు కురవడం లేదన్నారు. అధిక వర్షాలు కురిసెందుకు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం కోసం తమ వంతుగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవికుమార్, ఫారెస్డ్ బీట్ అధికారులు నవీన్, లావన్ గౌడ్, హైస్కూల్ ఉపాధ్యాయుడు సబాత్ క్రిష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు...



# మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ అధునాతన డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే....






ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో
ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్

భారతదేశంలో ప్రముఖ డయాగ్నస్టిక్ సర్వీస్ ప్రొవైడర్ మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్ నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన అధునాతన డయాగ్నస్టిక్ సెంటర్‌ను నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గుప్తా గురువారం ప్రారంభించారు. ఇది ఈ ప్రాంతంలో మొట్టమొదటి మెట్రోపాలిస్ ప్రయోగశాలగా గుర్తించబడింది. అత్యాధునిక రోగ నిర్ధారణ సేవలు అందించనుంది. 1,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ప్రాథమిక పాథాలజీ నుంచి అధునాతన మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్ వరకు విస్తృతమైన పరీక్షలను అందిస్తూ నెలకు 15,000 నమూనాలను నిర్వహించడానికి ఇది ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్, సౌత్, ఈస్ట్ ఇండియా, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ బాల కృష్ణన్., మాట్లాడుతూ నిజామాబాద్‌లో మా మొదటి డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించామన్నారు. ఆరోగ్య సంరక్షణ అభివృద్ధి చేయడం, టైర్ 2, టైర్ 3 నగరాల్లో సేవలను విస్తరించడం అనే మా మిషన్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని తెలిపారు. ఈ కేంద్రం అధునాతన సాంకేతికత, నైపుణ్యం కలిగిన నిపుణుల ద్వారా కచ్చితమైన, వేగవంతమైన, సమగ్రమైన రోగ నిర్ధారణను అందించడం ద్వారా నిజామా బాద్ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుందన్నారు. స్థానిక ఆసుపత్రులు, నిపుణులు, సాధారణ వైద్యులు, ప్రభుత్వంతో కలిసి రోగులకు ఆరోగ్య సంరక్షణ ప్రయాణంలో మద్దతు ఇవ్వడానికి ఎదురు చూస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్, తెలంగాణ, ఏపీ రీజినల్ చీఫ్ ఆఫ్ ల్యాబ్ డాక్టర్ సురేష్ డీఆర్ మాట్లాడుతూ., నిజామాబాద్‌కు కచ్చితమైన డయాగ్నోస్టిక్స్, సూపర్ స్పెషాలిటీ పాథాలజీ సేవలలో మా నైపుణ్యాన్ని విస్తరించడం సంతోషంగా ఉందన్నారు. ఇది వెల్నెస్, క్రానిక్ డిసీజ్ మేనేజ్‌మెంట్, ఆంకాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఇమ్యునాలజీ వంటి సంక్లిష్ట రంగాలకు ఆధునిక సాంకేతికత, నైపుణ్యం కలిగిన నిపుణుల మద్దతుతో కచ్చితమైన రోగ నిర్ధారణ, రోగి కేంద్రీకృత సంరక్షణలో కొత్త ప్రమాణాలను సెట్ చేయడానికి అంకితభావంతో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీయూ హెడ్ రాజేష్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.

## రుణ మాఫీ చేయాలనీ బిఆర్ఎస్ నాయకుల డిమాండ్.





బోధన్, ఆగష్టు 22, సూర్య మేజర్ న్యూస్

రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బోధన్ పట్టణంలో బిఆర్ ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ గంగారెడ్డి ఆధ్వర్యంలో రైతులు అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. రుణ మాఫీ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ మేలు జరిగేలా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అరవై శాతం రైతులకు కూడా రుణ మాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫి పై ఎదురు చూసిన రైతులకు నిరాశ పరిచే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని అన్నారు. ఎటువంటి షరతులు లేకుండా రుణ మాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్, ఫ్లోర్ లీడర్ బేంజర్ గంగారాం, నాయకులు నక్క లింగారెడ్డి, పెర్క రామకృష్ణ, రవిశంకర్ గౌడ్ , నరేంద్ర బాబు, సంజు పటేల్, గణేష్, నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ ద్వారా ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి.

నాగిరెడ్డిపేట్, ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్.

తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా విద్య నభ్యసిచాలనుకునే విద్యార్థులు ప్రవేశాల కోసం వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక గోపాల్ పేట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ కోఆర్డీనేటర్ వెంకట్ రామి రెడ్డి కోరారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు 10వ తరగతిలో ప్రవేశం పొందటానికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని , ఇంటర్మీడియ్ లో ప్రవేశాల కోసం 15 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 10వ తేదీ లోగా అడ్మిషన్లు పొందాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ...
# బిజెపి హవాను కొనసాగించాలి

బిక్కనూర్, ఆగస్టు 22, సూర్య మెజర్ న్యూస్



స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిజెపి హవాను కొనసాగించాలని పార్టీ మండల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. గురువారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో బిజెపి గ్రామస్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులకు భారీ మెజార్టీ తీసుకువచ్చారని అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కృషిచేసి పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తెలి తిర్మలేష్,జంగంపల్లి గ్రామ అధ్యక్షులు కుమ్మరి నరేందర్, జిల్లా నాయకులు, గ్రామ భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రాజంపేట బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా..

రాజంపేట, ఆగస్టు 22, సూర్య మేజర్ న్యూస్



ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాజంపేట మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. ఆంక్షలు లేకుండా ఏక కాలంలో 100శాతం రైతు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మోహన్ రెడ్డి, నల్లవెల్లి అశోక్ గ్రామ అధ్యక్షులు చింతల స్వామి, చింతల శ్రీనివాస్, యువ నాయకుడు దుబ్బని శ్రీకాంత్, పిట్ల సింహం తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్ నూతన ఎస్సైని
# సన్మానించిన బీజేపి నాయకులు

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 22

మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ రాజశేఖర్ ను గురువారం బీజేపి మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవి యాదవ్,రాజేందర్,నాయకులు ప్రవీణ్, వినోద్, రాజశేఖర్, రమేష్,రాజేశ్వర్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు

కామారెడ్డి, సూర్య మెజార్ న్యూస్, ఆగస్టు 22



సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కుల మతాలకు సంబంధించిన విషయాలను ఏదో ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా లేక అవమానపరిచే విధంగా, ఏదో ఒక వ్యక్తిని టార్గెట్ చేసే విధంగా కొంతమంది వ్యక్తులు వారి యొక్క వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ మొదలకు సోషల్ మీడియాలో మెసేజ్లను ఫోటోలను వీడియోలను పోస్ట్ చేస్తున్నారని తెలిపారు. తద్వారా విభిన్న వర్గాల మధ్య వేరాన్ని పెంచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా సోషల్ మీడియా నందు కులమతాలకు కించపరిచే విధంగా గాని వ్యక్తుల యొక్క ఆత్మ గౌరవాలను దెబ్బతీసే విధంగా గానీ లేక వ్యవస్థను నష్టపరిచే విధంగా, కానీ లేక ఏదో ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఇలాంటి పోస్టులను ఫోటోలను వీడియోలను పెట్టకూడదని హెచ్చరించారు. ఒకవేళ ఆలా పెట్టిన యెడల వారిపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోబడతాయని వెల్లడించారు. కొన్ని వాట్సఅప్ గ్రూప్ లలో వివిధ వర్గాలను కించపరిచే విధంగా రెచ్చగొట్టే విధంగా కొంతమంది మెసేజ్లను పెడుతున్నారని ఆయన అన్నారు దానిపై ఇతరులు చర్చించే విధంగా కామెంట్లు పెట్టే విధంగా మెసేజ్ చేస్తున్నారని అన్నారు. ఏదైనా వాట్సాప్ గ్రూప్ లో అనవసరమైన విషయాల పట్ల వివిధ వర్గాలను రెచ్చగొట్టే విధంగా దాన్ని కించపరిచే విధంగా కానీ అగౌరపరిచే విధంగా గాని మెసేజీలు గాని ఫోటోలు గాని వీడియోలు గాని పెట్టినట్లయితే ఆ విధంగా పెట్టిన వారిపై గ్రూపులో అడ్మిన్ పై చట్టరీత్యాచారాలు తీసుకొనబడుతుందని ఆయన అన్నారు.. అంతేకాకుండా గ్రూపులో ఆ విషయాలపై మెసేజ్లు చేసిన వారందరిని పైన కూడా చట్ట ప్రకారం చర్యలు0 తీసుకో పడతాయని అన్నారు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు వారి గ్రూపులో ఏం జరుగుతుందనేది ప్రతిక్షణం పరిశీలించి ఎవరైనా పై విధంగా తెలిపినట్లుగా మెసేజ్లు చేస్తే అట్టివారిని గ్రూప్ నుండి రిమూవ్ చేయాలని డిలీట్ చేయాలని సూచించారు. అలా చేయని యెడల చట్టరిస్తే తగిన చర్యలు తీసుకోబడతాయని సిఐ హెచ్చరించారు.

# రోడ్డెక్కిన రైతులు

- రైతుల గోస పట్టని రేవంత్ సర్కార్
-ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి.
-మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్





కామారెడ్డి సూర్య మేజర్ న్యూస్ ఆగస్టు22

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ ఇలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లాకేంద్రాలలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. ఎల్లారెడ్డి లో జజాల సురేందర్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. హనుమంత్ షిండే మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. ప్రభుత్వం నుంచి బ్యాంకు లకు %గూస్త్రతీఖుఝశ్రీ% ఇవ్వకపోతే బ్యాంకులు రైతులకు ఎలా రుణమాఫీ చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్యాంకులకు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధితో రైతులకు కొర్రీలు పెట్టకుండా రూపాయలు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో డిమాండ్ చేశారు. జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు ముసిముద్దీన్ మోహన్ రెడ్డి, బాలన్ ప్రభాకర్ రెడ్డి, ముప్పారప్పానంద్, ప్రభాకర్, రెడ్డి పల్లి అంజయ్య , మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.